# జనవాహిని

ప్రతిక్షణం ప్రజలపక్షం

సంపుటి: 04 సంచిక 319 శనివారం 31 ఆగష్టు 2024




## రెడ్‌క్రాస్ నూతన వార్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో డి.పి.ఎస్ వరంగల్ విద్యార్థులు.

ఆగస్టు 28, 2024న హనుమకొండలోని రెడ్‌క్రాస్ ప్రాంగణంలో తలసేమియా వార్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో డి.పి.ఎస్ విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల చైర్మన్ ఒక ప్రకటన లో తెలిపారు. డి.పి.ఎస్ విద్యార్థులు బ్యాండ్‌తో ప్రదర్శన ఇచ్చి, ముఖ్య అతిథులకు స్వాగతం పలికారు మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్ట్ %డ% క్రాఫ్ట్ గీసిన గవర్నర్ చిత్ర పటాన్ని, గౌరవనీయమైన గవర్నర్‌కు అందించే అద్భుతమైన అవకాశాన్ని పొందారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రవిణ్యకు రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, చైర్మన్, పాలకమండలి ఘనంగా స్వాగతం పలికారు. గవర్నర్‌కు జూనియర్ రెడ్‌క్రాస్ విద్యార్థులు బ్యాండ్‌మేర్‌తో స్వాగతం పలికారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆవరణలో జెండాను ఎగురవేసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డా. ఇన్నారెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.